క్లుప్తంగా

శివాలయానికి మైక్ సెట్ బహూకరణ

ఆత్మకూర్-ఎస్ : మండల కేంద్రంలోని శివాలయానికి ఎన్ఆర్ఐ గుర్రం విద్యాసాగర్‌రెడ్డి, కొణతం మల్లారెడ్డి రూ.60వేల విలువ గల మైక్‌సెట్‌ను బహూకరించగా బుధవారం గ్రామ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి ఎన్ఆర్ఐలు, దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దాతలు కొణతం మల్లారెడ్డి, మర్ల చంద్రారెడ్డి, డేగల వెంకటకృష్ణ, కొణతం ప్రతాప్‌రెడ్డి, కసగాని బ్రహ్మం, తంగెళ్ల సంజీవరెడ్డి, పర్వతాలు, శ్రీను, శ్రీశైలం, మల్సూర్, జాని, వెంకన్న తదితరులు ఉన్నారు.

న్యాయవాదులకు సన్మానం



న్యాయవాదులను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

చివ్వెంల (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కోర్టులో డిఫెన్స్ కౌన్సిల్స్‌గా ఎంపికైన న్యాయవాదులు వసంత సత్యనారాయణపిళ్లే, బొల్లెద్దు వెంకటరత్నం, పెండెం వాణి, బట్టిపల్లి ప్రవీణ్‌కుమార్‌లను బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి సీనపల్లి సోమేశ్వర్, దక్కు మల్లయ్య, స్పెషల్ పీపీ కాకి రాంరెడ్డి, గ్రంధి వెంకటేశ్వర్లు, ఉమాపతి, టేకులపల్లి శ్రీనివాస్, రామరాజు, విజయ్, శ్రీనివాస్, హస్సేన్, పాపారావు, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఆత్మకూర్-ఎస్: రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన కార్మికులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు (గురువారం) హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, ట్రాక్టర్ కార్మికులు సొంత ఇళ్లు లేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని వెంటనే అమలుచేసి ఇళ్లు లేనివారికి ఇళ్లు ఇవ్వాలని కోరారు. స్థలం లేని నిరుపేదలకు 120గజాల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పేటలో అరుదైన శస్త్రచికిత్స

సూర్యాపేట : పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అరుదైన కీలు శస్త్రచికిత్సను బుధవారం వైద్యులు నిర్వహించారు. నూతనకల్ మండలం తాళ్లసింగారం పరిధిలోని సోమ్లాతండాకు చెందిన ఎం.అంజమ్మ గతేడాది గాయపడి ఎడమ మోచేయి కీలు విరిగింది. అప్పటి నుంచి పలు ఆసుపత్రులు తిరిగినా నయం కాలేదు. దీంతో పట్టణంలో గణేష్ ఆసుపత్రిలో 10రోజుల క్రితం చేరింది. వైద్యపరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ ఎం.రవీందర్, మత్తు డాక్టర్ నాగేందర్ సాయంతో అంజమ్మకు మోచేయి కీలు మార్పిడి కోసం ఇంప్లాంట్‌ను వేసి ఆపరేషన్ చేశారు. సుమారు రూ.5లక్షల విలువైన ఆపరేషన్‌ను అతి తక్కువ ఖర్చులతో అత్యాధునిక పరికరాలతో విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేసినట్లు వైద్యులు వెల్లడించారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ స్నేహలత

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని అన్ని గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. బుధవారం మండలంలోని తొండ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ముగింపు సందర్భంగా వైద్యసిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శాతవాహనరావు, వైద్యాధికారిణి వందన, సమతారాణి, బిచ్చునాయక్, ఏఎన్ఎం లలిత, రజిత, మాధవి పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

అర్వపల్లి : ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషాపండితులు, పీఈటీలకు కూడా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర పండిత ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు కోటమర్తి వీరన్న, జిల్లా కార్యదర్శి రాచకొండ ప్రభాకర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. పదోన్నతుల కోసం 17ఏళ్లుగా నిరీక్షిస్తున్నామని అన్నారు. 2021లో సీఎం కేసీఆర్ భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

పెద్దగట్టులో భక్తుల కోలాహలం



లింగమంతుల స్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు



నాగుల పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పెద్దగట్టు జాతరకు 30ఏళ్లుగా వస్తున్న వృద్ధ దంపతులు



కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు



దుకాణాల వద్ద భక్తుల సందడి



ఎగ్జిబిషన్‌లో చిన్నారుల సందడి



సర్కస్‌లో మేక విన్యాసం

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

పెన్‌పహాడ్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 12న జనగాం జిల్లా పాలకుర్తిలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారంలో పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. కార్యక్రమంలో రణపంగ వెంకన్న, నర్సయ్య, నాగరాజు, సైదులు, సత్యం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరం



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు, కేవీకే శాస్త్రవేత్తలు

పెన్‌పహాడ్ : విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో అవసరమని కేవీకే శాస్త్రవేత్త లవకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా లయోలా కళాశాలకు చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో విద్యార్థులు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి గ్రామపటంతో వెన్ డయాగ్రమ్, పైచార్ట్ చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళిక ప్రాంతం నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై పైచార్ట్‌లో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు, కేవీకే శాస్త్రవేత్త డి.నరేష్, ఎ.కిరణ్, నరేష్, ఆదర్శ్, రైతులు వీరయ్య, రామయ్య, ప్రకాష్, సావిత్రమ్మ, సరోజనమ్మ, లయోలా కళాశాల విద్యార్థులు నిహారికరెడ్డి, శిల్ప, పల్లవి, ప్రమీల, మేరి అర్చన, ట్వింకిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల్లో సీపీఎం ముందంజ



సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రజా సమస్యలను గుర్తించి వాటి సాధనకు పోరాటం చేయడంలో సీపీఎం పార్టీ ముందుంటుందని ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు అన్నారు. బుధవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో సీపీఎం పార్టీ, అనుబంధ సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటా సీపీఎం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారి సమస్యల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించేంత వరకు పార్టీ పోరాడుతుందన్నారు. రైతాంగ, ఉపాధి కూలీల, కార్మికుల, నిరుద్యోగ, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై సర్వే చేసి పరిష్కారం కోసం తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్‌రెడ్డి, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, మండల కార్యదర్శి జి.ఉప్పలయ్య, లక్ష్మి, యాదగిరి, సోమన్న, అబ్రహాం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బండి సంజయ్

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ సోమయ్యతో పాటు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో బుధవారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అక్రమాలకు అడ్డాగా మారిందని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకులు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. 2024లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన రాముయాదవ్, ఎల్లాచారి, రాములు, సాయిలు, సైదులు, అంజయ్య, సురేష్, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులతో సలహా బోర్డును నియమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిర్మాణ రంగంలో వాడే మెటీరియల్ ధరలను నియంత్రించాలని, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులను సలహా బోర్డు ఏర్పాటు చేయాలని, సకాలంలో కార్డు రెన్యువల్ చేసుకోలేని కార్మికులకు ఆరు నెలల సమయాన్ని గ్రేస్ పీరియడ్ ఇవ్వాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కె.లతీఫ్, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిమ్మల ప్రభాకర్, శేఖర్, సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

లారీ, బైక్ ఢీ.. ఒకరికి గాయాలు

చివ్వెంల (సూర్యాపేట) : లారీ అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని కుడకుడ గ్రామశివారులో సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమ్మికల్ నుంచి సూర్యాపేట వెళ్తున్న బైక్‌ను లారీ వెనుక నుంచి వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. స్థానికులు లారీని అడ్డగించి పోలీసులకు అప్పగించారు.

నగదు రహిత సేవలపై హర్షం

భానుపురి (సూర్యాపేట) : నగదు రహిత ఆరోగ్య చికిత్సలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం పట్ల తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 2.88లక్షల విశ్రాంత ఉద్యోగుల నుంచి ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత వైద్య సేవలతో లబ్ధి జరుగుతుందన్నారు. ఆయన వెంట సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు సీతారామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, మండల శాఖ, అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్‌రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు, పుల్లయ్య, లక్ష్మీకాంతరెడ్డి ఉన్నారు.

వినియోగదారులకు ఇబ్బందులు కలిగించొద్దు

నూతనకల్ : ప్రజా పంపిణీ పథకం ద్వారా వినియోగదారులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా రేషన్‌డీలర్లు పనిచేయాలని తహసీల్దార్ ఎండీ.జవీఎరుద్దీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, రేషన్‌డీలర్లు ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం

పెన్‌పహాడ్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఉపసర్పంచ్ బిజిగ గోపి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మగోపయ్య జాతర సందర్భంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, గోవింద్, వెంకట్రావు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



తుంగతుర్తిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరి : హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని 100పడకల ఏరియా ఆస్పత్రిగా మార్చనున్నట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటించడంతో బుధవారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సీఎం కేసీఆర్‌ను ఒప్పించి తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా మార్పించి, నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, మట్టపల్లి శ్రీశైలం, నల్లు రామచంద్రారెడ్డి, ఈరోజీ, సైదులు, కటకం వెంకటేశ్వర్లు, తునికి సాయిలు, దొంగరి శ్రీను, పరమేష్, రవికుమార్, వంశీ, జలేందర్, వెంకన్న, దీప్లానాయక్, భిక్షం, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

నిధులు కేటాయించడం పట్ల హర్షం

నూతనకల్ : నియోజకవర్గ కేంద్రంలో 100పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తుంగతుర్తిలో 30పడకల ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మార్చి నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తేవడం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బద్దం ప్రశాంత్‌రెడ్డి, పన్నాల సైదిరెడ్డి, సాయిలుగౌడ్, విజయ్, ఫజురుల్లా తదితరులు పాల్గొన్నారు.

100పడకల ఆస్పత్రితో మెరుగైన సేవలు

మద్దిరాల : నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తిలో 30పడకల ఆస్పత్రిని రాష్ట్ర ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రిగా మార్చనున్నట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటన చేయడం హర్షనీయమని, దీంతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ల ప్రజల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, జిల్లా నాయకులు కన్న వీరన్నగౌడ్, పాతూరి లింగారెడ్డి, జిలకర్ర చంద్రమౌళి, ఉప్పలయ్య, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, మల్లు కళింగారెడ్డి, మధుసూదన్, మల్లు ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును సన్మానించిన ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి (తుంగతుర్తి) : నియోజకవర్గంలోని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మంజూరు చేసినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బుధవారం అసెంబ్లీ ఆవరణలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పెన్‌పహాడ్ : ప్రత్యామ్నాయ పంట ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఈ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పతంజలి ఫుడ్స్ ఉద్యానవన శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం అధిక రాయితీలు ఇస్తుందన్నారు. రైతు ధనవంతుడు కావాలనే లక్ష్యంతో ప్రత్యామ్నాయ పంటలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పొదిల నాగార్జున, ఉద్యానవన శాఖ అధికారి జగన్, రవీందర్‌రెడ్డి, మల్గిరెడ్డి కృష్ణారెడ్డి, మామిడి శ్రీనివాస్, లతీఫ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు హేయమైన చర్య



అరెస్టయిన నాయకులు

మద్దిరాల : యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యాదవులను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు గుండాల లింగయ్య అన్నారు. బుధవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సంఘం మండల ఉపాధ్యక్షుడు భూతం వీరయ్య, సహాయ కార్యదర్శి లింగయ్య, వెంకన్న, కలింగం, సురేష్, ఉప్పలయ్య ఉన్నారు.

పోస్టల్ ఖాతాలు తీయించాలి

భానుపురి (సూర్యాపేట) : ఆజాదికా అమృత్ మహోత్సవ్, అమృత్ ఫిక్స్ 2023లో భాగంగా సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10సంవత్సరాలలోపు ఆడపిల్లలకు తల్లిదండ్రులు పోస్టాఫీస్‌ల్లో ఖాతాలు తీయించాలని పోస్టల్ జిల్లా సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పోస్టల్ డివిజన్ పరిధిలో 3వేల ఖాతాలు తీయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకోసం మూడు రోజులుగా ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో క్యాంపులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఖాతాలకు అత్యధికంగా 7.6శాతం వడ్డీ రేటు, ఆదాయ పన్ను రాయితీ సౌకర్యాలు ఉన్నాయని వెల్లడించారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు



రథాన్ని లాగుతున్న ప్రజాప్రతినిధులు, భక్తులు

- భారీగా తరలివచ్చిన భక్తులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

అర్వపల్లి : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు రథోత్సవ కార్యక్రమం కమనీయంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం ఎంతో ప్రధానమైనది. ఈ సందర్భంగా రథంపై నర్సింహస్వామి, అమ్మవార్లు, శ్రీదేవి, భూదేవిల ఉత్సవమూర్తులను ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందనామస్మరణంతో రథాన్ని లాగారు. రథోత్సవ ఊరేగింపు దేవాలయం నుంచి మెయిన్‌రోడ్డు వరకు వెళ్లి అక్కడ భక్తులకు దర్శనమిచ్చి తిరిగి తెల్లవారుజామున ఆలయానికి చేరింది. కాగా రథోత్సవానికి ముందు ఆలయంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ భైరబోయిన సునీతరామలింగయ్య, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్ పూజలు జరిపి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

రథోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ పాలక కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టీవీ కళాకారులు బుల్లెట్ భాస్కర్, గాలిపటాల సుధాకర్, పొట్టి నరేష్, శాంతిస్వరూప్ ఆధ్వర్యంలో హాస్యవల్లరి కార్యక్రమం నిర్వహించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన సిద్ధార్థ మాధవ్ బృందంచే డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఏపీలోని గుంటూరుకు చెందిన మదర్‌థెరిసా దివ్యాంగుల ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో దివ్యాంగుడు మహ్మద్ నూర్‌ఖాన్ ఆధ్వర్యంలో మిమిక్రీ డాన్స్, డైలాగ్ డెలివరీ, సింగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా కోలాట బృందాల ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకొని రథోత్సవాన్ని, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. కాగా నాగారం సీఐ రాజేష్, అర్వపల్లి ఎస్సై అంజిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఆలయ చైర్మన్ సీహెచ్ విద్యాసాగర్, సర్పంచ్ సునీతరామలింగయ్య, ఎంపీటీసీ పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, కడారి నరేష్, దేవస్థాన డైరెక్టర్లు కోటమర్తి మల్లయ్య, పులిచర్ల ప్రభు, మెండె సురేష్, నాయకులు రాజలింగం, రమేష్, పెద్దయ్య, ఊషయ్య, అర్చకులు విఖనసచార్యులు, రాంబాబుఅయ్యంగార్, ఆనంద్‌దీక్షితులు, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.



టీవీ కళాకారుల హాస్యవల్లరి



సిద్ధార్థ మాధవ్ బృందం డ్యాన్స్ ప్రదర్శన